మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- తల్లిదండ్రులకు మచ్చ తెచ్చే పనులు చేయవద్దు
- యువతకు కలెక్టర్ పమేలా సత్పతి సూచన
- శ్రీ చైతన్య కళాశాలలో అవగాహన కార్యక్రమానికి హాజరు

తిమ్మాపూర్, జూన్ 26: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ఎంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు మచ్చ తెచ్చే పనులు చేయవద్దని సూచించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, టౌన్ ఏసీపీ నరేందర్, శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి, జిల్లా సంక్షేమాధికారి సబిత, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, డీఈవో జనార్దన్ రావు, జిల్లా వైద్యాధికారి సుజాత, తహసీల్దార్ కనకయ్య, సోషల్ వెల్ఫేర్ డీడీ హమీద్, నిషా ముక్తి చైర్మన్ కేశవరెడ్డి, శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, ప్రసాదరాజు, రాంనర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: శ్రీ చైతన్య కళాశాలలో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

డ్రగ్స్ విముక్త భారతావని కోసం కృషి చేద్దాం

కమాన్‌చౌరస్తా, జూన్ 26: డ్రగ్స్ విముక్త భారత దేశం కోసం కృషి చేద్దామని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామకృష్ణ పిలుపునిచ్చారు. శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ కళాశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్‌సీసీ కెడెట్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి పీ రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వీ వరప్రసాద్, డీడీ నాయుడు, బీ సురేశ్ కుమార్, చంద్రమౌళి, డాక్టర్ కే శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ రూరల్, జూన్ 26: విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ తాళ్లపల్లి శ్రీనివాస్ సూచించారు. బుధవారం పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎక్సైజ్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ, సివిల్ ఎస్ఐలు వినోద్, సాంబయ్య గౌడ్, సిబ్బంది ముకుందా రెడ్డి, కార్తీక్, సంతోష్, రాజశేఖర్, రమేశ్, శృతి, స్రవంతి, దేవేందర్, తిరుపతి, సదానందం విద్యార్థులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ రూరల్: హుజూరాబాద్ పట్టణంలో ర్యాలీ తీస్తున్న పోలీసులు, విద్యార్థులు

శంకరపట్నం, జూన్ 26: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని హుజూరాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ సూచించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. మాదకద్రవ్యాలను వాడబోమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఐ లక్ష్మారెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి, హెడ్ కానిస్టేబుల్ లతీఫ్, ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంగాధర, జూన్ 26 : మాదకద్రవ్యాలు జీవితాలను నాశనం చేస్తాయని ఎస్ఐ కిరణ్‌రెడ్డి తెలిపారు. గంగాధర మోడల్ స్కూల్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇక్కడ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు తదితరులు ఉన్నారు.

జమ్మికుంట, జూన్ 26: మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణ సీఐ రవి ఆధ్వర్యంలో స్థానిక గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో యాంటీ డ్రగ్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎం వీరరాజు, అధ్యాపకులు, విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ తీశారు. అనంతరం సమావేశంలో సీఐ రవి మాట్లాడుతూ.. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ప్రిన్సిపాల్ కుమారస్వామి, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

ఇల్లందకుంట, జూన్ 26: మాదకద్రవ్యాల వాడకంతో కలిగే దుష్పరిణామాలపై టేకుర్తి ఆదర్శ పాఠశాలలో ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు తులసీదాస్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణాచారి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చొప్పదండి, జూన్ 26: పట్టణంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి చొప్పదండి సీఐ ప్రకాశ్‌గౌడ్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు, యువత మత్తుపదార్థాలకు బానిసై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోకూడదని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఉపేంద్రాచారి, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

రామడుగు మండలం గోపాలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఎస్ఐ సురేందర్ హాజరై మాట్లాడుతూ, ఈ రోజుల్లో మత్తు పదార్థాలు అనేక రూపాల్లో వస్తున్నాయన్నారు. వాటికి దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులను బిడ్డల్లా చూసుకోండి

- కలెక్టర్ పమేలా సత్పతి

తిమ్మాపూర్, జూన్ 26: అంగన్‌వాడీలకు వచ్చే చిన్నారులను సొంత బిడ్డల్లా చూసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ఎల్ఎండీ కాలనీలో గల దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో ఐదు మండలాలకు చెందిన ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్లకు మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. అంగన్‌వాడీ టీచర్లకు పలు సూచనలు చేశారు.

12 మందిపై మాల్‌ప్రాక్టీస్ కేసు

కమాన్‌చౌరస్తా, జూన్ 26 : శాతవాహన యూనివర్సిటీ పరిధిలో నిర్వహిస్తున్న డిగ్రీ రెండో, నాలుగో సెమిస్టర్ పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడిన పన్నెండు మందిపై కేసు నమోదు చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పలు డిగ్రీ కళాశాలల్లో పరీక్షకు హాజరైన విద్యార్థులు మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడుతూ పట్టుబడినట్లు తెలిపారు.

'రైతు భరోసా' సర్వే

గంగాధర, జూన్ 26 : మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సీసీలు రైతు భరోసా సర్వే చేపట్టారు. మండలంలోని 33 గ్రామాల్లో 12,594 సర్వే నంబర్లలో 2427.4 ఎకరాల్లో సర్వే నిర్వహించాల్సి ఉండగా బుధవారం 1448 ఎకరాల్లో సర్వే జరిపారు. వేసవిలో పంటలు వేయని భూములు, చెరువులు, గుట్టలు, ఇండ్లు ఉన్న భూముల వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. సర్వేను ఎంపీడీవో రాము, ఎంపీవో జనార్దన్‌రెడ్డి పరిశీలించారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

మానకొండూర్, జూన్ 26: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను ప్రిన్సిపాల్ వీ ఆంజనేయరావు బుధవారం అందజేశారు. అధ్యాపకులు శరత్, శ్రీధర్, కరుణ, మంజుల, లలిత, నిరోష, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్‌పోర్ట్ పోయినది

★**బూస హరికృష్ణ** తండ్రి: లక్ష్మీనారాయణ, నివాసం: ఇ.నెం. 7-37/2, కొత్తపల్లి (హ) మా ఇంటి నుండి కరీంనగర్‌కు బైక్ పై వెళ్ళుచుండగా పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ నెం. H2029312, దొరికిన వారు సంప్ర. సెల్: 77949 66063.
NTK-319937

NAME CHANGE

★**I, BANUKA JAMUNA @ KERITHI GANGAJAMUNA,** H.No. 2-1-88, Jagtial T.G. Before Marriage KERITHI GANGAJAMUNA After Marriage changed my Name as **BANUKA JAMUNA W/o SRINIVAS.**
NTK-319938

NAME CHANGE

★**Racha Krithvik S/o Rahul** H.No. 9-5-20, Opp: New Busstand Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist, My Name was changed as **Racha Harshith S/o Rahul.**
NTK-319869

PASSPORT LOST

★Tejavath Ramesh S/o Chandru R/o Muccharla Gambhiraopet mandal Rajanna Sircilla Dist, my pass port No. L7315284 Lost travelling from Kamareddy to Linganapet any one find Please call me 9573790533.
NTK-319870

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఆర్టీసీ డిపో-2ను సందర్శించిన ఈడీ

తెలంగాణచౌక్, జూన్ 26: జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ గల డిపో-2ను ఆర్టీసీ కరీంనగర్ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్‌కుమార్ బుధవారం సందర్శించారు. కరీంనగర్ రీజియన్‌కు త్వరలో రానున్న ఎలక్ట్రికల్ బస్సుల కోసం నిర్మిస్తున్న చార్జింగ్ స్టేషన్‌ను పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిపో పరిసర ప్రాంతాలను పరిశీలించి, నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. డిపోకు సర్వీసు కోసం వచ్చిన బస్సుల పనితీరును మెకానిక్‌లు ఈడీకి వివరించారు. ఆయన వెంట ఆర్ఎం సుచరిత, డీఆర్ఎంలు భూపతిరెడ్డి, సత్యనారాయణ, డిపో-2 మేనేజర్ మల్లయ్య, సిబ్బంది ఉన్నారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

హుజూరాబాద్ రూరల్, జూన్ 26: లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సిర్సపల్లి గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మహిళలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఆడపిల్లలపై వివక్ష వద్దని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించొద్దని చెప్పారు. ఆర్థిక అక్షరాస్యతపై, ఆర్థిక ప్రణాళిక, పొదుపుపై అవగాహన పెంచుకోవాలని ఫైనాన్స్ లిటరసీ రోహిణి సూచించారు. కార్యక్రమంలో మహిళలు, ఏఎన్ఎం, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, వీవోలు పాల్గొన్నారు.

మైనారిటీ స్కూల్‌లో ప్రవేశాలు

గంగాధర, జూన్ 26 : మండలంలోని మధురానగర్‌లో ఉన్న మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో 5వ, 7వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వారుణి బుధవారం ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో ఎస్టీ 3, ఎస్సీ 3 సీట్లు, 7వ తరగతిలో బీసీ 2, ఎస్టీ ఒకటి చొప్పున సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థినులు ఈ నెల 28వ తేదీలోగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు

కరీంనగర్ రూరల్, జూన్ 26: బొమ్మకల్ గ్రామ శివారులోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల పాఠశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేశ్ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలతో పాటు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేశ్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

రాంనగర్, జూన్ 26: కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామానికి చెందిన యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు వివరాలు.. చింతకుంటకు చెందిన సామల సత్యం రెడ్డి కారు వాష్ వ్యాపారం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతడి కుమారుడు శివారెడ్డి హైదరాబాద్‌లో కృత్రిమ అవయవాల కంపెనీలో పనిచేస్తున్నాడు. రెండు రోజుల క్రితం ఇంటికి వచ్చిన శివారెడ్డి, కార్ వాష్ సెంటర్‌లో కూర్చుని ఉండగా అతడి స్నేహితుడు నిశాంత్ వచ్చి తీసుకువెళ్లాడు. రాత్రి 8 గంటల సమయంలో ఇంటికి వస్తానని చెప్పిన శివా రెడ్డి తిరిగి రాకపోవడంతో, ఫోన్ చేయగా అతడి స్నేహితులు ఫోన్ ఎత్తి మానేర్ డ్యామ్‌లో పడి మృతి చెందాడని సమాచారం ఇచ్చారు. సత్యం రెడ్డి కుటుంబ సభ్యులు వెంటనే అక్కడికి చేరుకొని పరిశీలించారు. శివారెడ్డి ఫోన్ స్నేహితుల చేతిలో ఉండడం, ఈత వచ్చిన అతడు డ్యామ్ నీళ్లలో మునిగి మృతిచెందడంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతుడి తండ్రి సత్యం రెడ్డి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాంబమూర్తి తెలిపారు.

గ్రామ పంచాయతీకి భూ విరాళం

కొత్తపల్లి, జూన్ 26: బావుపేట గ్రామానికి చెందిన దూలం మధుసూదన్ గ్రామ పంచాయతీకి ఐదు గుంటల భూమిని విరాళంగా అందించి ఉదారతను చాటుకున్నాడు. గ్రామంలోని మురుగు నీరు బయటకు వెళ్లేందుకు అవసరమైన కాలువ నిర్మాణం, విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని గ్రామ పంచాయతీకి అందించారు. ఈ సందర్భంగా గ్రామానికి అవసరమైన భూమిని విరాళంగా ఇచ్చిన మధుసూదన్‌ను ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

కమాన్‌చౌరస్తా, జూన్ 26 : అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బుధవారం జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఏబీవీపీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాలయాల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి బామాండ్ల నందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతల్‌తాడేం మధు, నగర సంయుక్త కార్యదర్శి నాగరాజు, శ్రీ వర్ధన్, వంశీ, యోగేశ్, విగ్నేశ్, రాకేశ్, విష్ణు, ఉదయ్ పాల్గొన్నారు.

పాడి రైతులకు అవగాహన

వీణవంక, జూన్ 26: మండలంలోని మామిడాలపల్లి పాడి రైతులకు బుధవారం కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపనీ ఆధ్వర్యంలో డాక్టర్ జయకర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువుల పునరుత్పత్తి సామర్థ్యం పెంపుదలకు సంబంధించి సూచనలు ఇచ్చారు. దూడల పోషణ, అధిక పాల ఉత్పత్తి కోసం మేలు జాతి పశువుల ఎంపికలో జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు కల్లెపు కోమల- నరసింహారెడ్డి, సూపర్‌వైజర్ కనికె రాజేందర్, వీఏ నరసింహస్వామి, పాడి రైతులు పాల్గొన్నారు.

బీ ఫార్మసీ ఫలితాల విడుదల

కమాన్‌చౌరస్తా, జూన్ 26 : శాతవాహన యూనివర్సిటీ పరిధిలో బీఫార్మసీ ఫలితాలు విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే నెలలో నిర్వహించిన బీ ఫార్మసీ మూడు, నాలుగు, ఐదు, ఆరో సెమిస్టర్ ఫలితాలు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

సాహు మహరాజ్ జయంతి వేడుకలు

తెలంగాణచౌక్, జూన్ 26: నగరంలోని ప్రెస్ భవనంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహరాజ్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం.. సాహు మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు అశోక్, నాయకులు బాలయ్య, ప్రశాంత్‌గౌడ్, రాజమల్లు, విజయ్ పాల్గొన్నారు.

'ఎమర్జెన్సీ'పై రాజకీయం చేయడం తగదు

తెలంగాణచౌక్, జూన్ 26: మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 1975లో విధించిన ఎమర్జెన్సీపై దేశ ప్రధాని నరేంద్ర మోదీ రాజకీయం చేయడం తగదని ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ పేర్కొన్నారు. నగరంలోని కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, నాడు దేశంలో జరిగిన అంతర్గత కుట్రలను అదుపు చేయడం కోసం ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించారని పేర్కొన్నారు. ఆమె తర్వాత ఎందరో ప్రధాన మంత్రులయ్యారని, ఎవరూ కూడా ఎమర్జెన్సీ గురించి మాట్లాడలేదన్నారు. కేవలం బీజేపీ తన రాజకీయ అవసరాల కోసం ఎమర్జెన్సీని వాడుకుంటున్నదని విమర్శించారు.

ఆక్రమణలను వెంటనే తొలగించాలి

మాట్లాడుతున్న నగర ఇన్‌చార్జి కమిషనర్, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

కార్పొరేషన్, జూన్ 26 : కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలపై వెంటనే చర్యలు తీసుకోవాలని నగర ఇన్‌చార్జి కమిషనర్, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ భూముల సర్వే నంబర్లను గుర్తించాలన్నారు. గుర్తించిన సర్వే నంబర్లలో ఏవైనా అక్రమ నిర్మాణాలు ఉంటే వాటి ఇంటి నంబర్లను తొలగించాలని ఆదేశించారు. ఇతర ఏవైనా సమస్యలు ఉంటే వాటిని డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, రెవెన్యూ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కలెక్టర్ అభినందన

కమాన్‌చౌరస్తా, జూన్ 26 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించగా, వారిని కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. విద్యార్థులతోపాటు కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, అధ్యాపకులు బుధవారం కలెక్టర్‌ను కలువగా, ఆమె విద్యార్థులను అభినందించి మాట్లాడారు. ఇంటర్ విద్య కీలకమని, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజ నిర్దేశకులు కావాలని సూచించారు. ఇక్కడ అధ్యాపకులు మాధవిలత, పూజ, రామ్మోహన్, రాధాకృష్ణ ఉన్నారు.

పార్లమెంట్ ముట్టడికి తరలిన కాంగ్రెస్ నాయకులు

రాంనగర్, జూన్ 26: నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లాకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు పార్లమెంట్ ముట్టడికి తరలివెళ్లారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కరీంనగర్ నుంచి ఢిల్లీకి వెళ్లారు. ఇందులో కరీంనగర్‌కు చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు తొర్తి అరవింద్, కిమ్ ఫహద్, జిల్లా అధికార ప్రతినిధులు ఎండీ అజీమ్, గట్టు ప్రశాంత్ గౌడ్ , టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి అనురాగ్ దాసారపుతో పాటు జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నాయకులు ఉన్నారు.

నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దహనం

హుజూరాబాద్/ మానకొండూర్, జూన్ 26: నీట్ పరీక్ష పేపరు లీకేజీని నిరసిస్తూ హుజూరాబాద్ పట్టణంలో, మానకొండూర్ మండల కేంద్రంలో బుధవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యువజన కాంగ్రెస్ మానకొండూర్ మండలాధ్యక్షుడు కోండ్ర సురేశ్ మాట్లాడుతూ, నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు, అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల వితరణ

చొప్పదండి, జూన్ 26: గుమ్లాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం ఉదరం శ్రీనివాస్ పదివేల రూపాయలు విలువైన స్కూల్ బ్యాగులు వితరణ చేశారు. తన కూతురు జ్ఞాపకార్థం మూడు సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ముత్యాల తిరుపతి రెడ్డి, ఇజ్జగిరి శ్రీనివాస్, బిసవేని రాజశేఖర్ గౌడ్, మెండే కొమురయ్య, రామడుగు ప్రశాంత్, మండల శ్రీనివాస్, చామనపల్లి సన్నీ, రామడుగు ప్రవీణ్, సంకరి తిరుపతి, ప్రధానోపాధ్యాయులు జీ వీరేశం, సదానందం, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొత్తపల్లి, జూన్ 26 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఎ) ఆధ్వర్యంలో ఈనెల 29, 30వ తేదీల్లో ఉమెన్స్ లీగ్ ఓపెన్ సెలక్షన్స్‌ను హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో నిర్వహించనున్నారని, ఇందులో పాల్గొనే క్రీడాకారిణులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీ ఆగంరావు, ఎన్ మురళీధర్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హెచ్‌సీఏ వెబ్‌సైట్‌లోని www.hycricket.inలోకి లాగిన్ అయి రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారిణులు ఎంపిక పోటీలు జరిగే స్టేడియానికి పూర్తి యూనిఫాం, పూర్తి క్రికెట్ బ్యాగ్‌తో చేరుకొని రిపోర్ట్ చేయాలని తెలిపారు.

డెయిరీ అధ్యక్షుడిగా రమేశ్

తిమ్మాపూర్ రూరల్, జూన్ 26: మొగిలిపాలెం గ్రామ కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా చెన్నబోయిన రమేశ్ యాదవ్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనను పాడి రైతులు అభినందించారు. డెయిరీ అభివృద్ధికి కృషి చేస్తానని రమేశ్‌యాదవ్ పేర్కొన్నారు.

అలరించిన చిరుతల రామాయణం

తిమ్మాపూర్, జూన్ 26: రామకృ